

అవసరంలో ఉన్న ప్రతి ఒక్కరికీ సాయం చేయాలనే సంకల్పం!

ఎలాగైనా సేవను నిజంగా అవసరంలో ఉన్నవారికి అందించాలని, అందుకు నిరంతరం మార్గాలను అన్వేషిస్తూ... సమాజానికి మరింత విస్తృతంగా దగ్గరవ్వాలన్న తపనతో వ్యవస్థాపకులు ఒక విన్నూత్నమైన ఆలోచనకు శ్రీకారం చుట్టారు.

ఎవరైతే తమ పనులు తాము చేసుకుంటూ...గ్రామీణ ప్రాంతాల్లో దిక్కుతోచని స్థితిలో ఉండే నిరుద్యోగులను, నిరుపేదలను, నిరక్షరాస్యులను, వెనుకబడిన తరగతుల వాళ్ళను గుర్తించి, జీవితంలో ఏదైనా సాధించాలనే తపన కలిగిన వారిని అభయ సంస్థలో ఉచిత ఉపాధి శిక్షణ కేంద్రాలలో చేర్పిస్తారో...వారికి రూ.500 గౌరవవేతనం అందజేయాలని నిర్ణయించారు. ఎంతమందిని సూచిస్తే అంత మంది మీద వేతనం అందుతుంది.

ఈ ఆలోచనను విన్న కొందరు విమర్శిస్తూ, "సేవ కోసం చేసే పనికి పారితోషకం ఎందుకు ఇవ్వాలి?" అని ప్రశ్నించారు. దీనికి వ్యవస్థాపకులు స్పందిస్తూ, "ఇది కేవలం పారితోషికం కాదు, సేవలో భాగస్వాములయ్యే ప్రచారకులకు ప్రోత్సాహం మరియు ఆసరా. అవసరంలో ఉన్నవారిని సరైన మార్గంలోకి తీసుకురావడానికి వారు వెచ్చించే సమయం, శ్రమకు గుర్తింపుగా ఇచ్చే గౌరవవేతనం" అని వివరించారు.

ఈ కార్యక్రమాన్ని మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు పత్రికా ప్రకటన ఇవ్వగా, దాదాపు 60 ఫోన్ కాల్స్ వచ్చాయి. అందులో 20 మందిని ఎంపిక చేసి ముఖా ముఖి సమావేశానికి పిలవగా చేయగా, వారిలో 16 మంది 18-06-2026న అభయ ఆనంద నిలయానికి వచ్చారు.

మొదట ఒకసారి వెళ్లి చూద్దాం! అనే ఉద్దేశంతో వచ్చిన వాళ్లందరికీ అక్కడ జరిగేవి చూసి "మనమూ ఈ సేవలో భాగస్వాములమవుదాం" అనే భావన కలిగింది.

కేవలం ఉపాధి శిక్షణ కోసం అభ్యర్థులను సూచించడమే కాకుండా, దిక్కులేక రోడ్లపై తిరుగుతున్న నిరాశ్రయులను అభయ ఆశ్రమానికి చేర్చినా, భవిత కార్యక్రమాలు నిర్వహించే సేవాభావం ఉన్న వ్యక్తులను సూచించినా, అభయలో పనిచేయగల అర్హులైన వారిని పరిచయం చేసినా, వారిని సూచించిన ప్రతి ఒక్కరికీ గౌరవవేతనం అందజేయబడుతుందని ప్రకటించారు.

తెలుసుకుందాం అన్న ఆలోచనతో వచ్చిన వాళ్ళను సాదరంగా ఆహ్వానించి, బ్రోచర్ల ద్వారా అభయ సేవలను పరిచయం చేసి, ఆశ్రమాన్ని సందర్శింపజేసి, అక్కడ నివసిస్తున్న వారి జీవిత నేపథ్యాలను వివరించి, జరుగుతున్న సేవా కార్యక్రమాలను చూపించి, చక్కటి భోజనము అందించి, సేవ యొక్క గొప్పతనాన్ని హృదయాలను తాకేలా వివరించారు అభయ వ్యవస్థాపకులు.

ఈ సేవా స్ఫూర్తిని చూసిన వచ్చిన వారిలో చాలామంది భావోద్వేగానికి లోనై, స్వామీజీ ఆశీస్సులు తీసుకుని సేవా కార్యక్రమాల్లో భాగస్వాములవుదామని సంకల్పించారు.

మీరు కూడా నిజాయితీగా, నిబద్ధతతో పనిచేయగల అర్హులైన వారిని సూచించి, సేవలో భాగస్వాములు కావడంతో పాటు గౌరవవేతనం పొందవచ్చు. – అభయ బృందం